

మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం, చిత్రంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, ఎంపి సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మేయర్ బివై రామయ్య, మాజీ ఎంపి బుట్టా రేణుక తదితరులు

మోడీకి హఠావో.. దేశ్‌కి బచావో



ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో మాట్లాడుతున్న అఖిల భారత ఉపాధ్యక్షులు హన్నన్ మొల్ల

- ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్

- ముగిసిన ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మోడీకు హఠావో..దేశ్‌కు బచావో నినాదంతో పోరాటాలు సాగించాలని ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశం నిర్ణయించినట్లు ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ తెలిపారు. కర్నూలులోని ఎన్.శంకరయ్య నగర్ వేదికగా ఈ నెల 15న ప్రారంభమైన ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు మూడు రోజుల పాటు సాగి ఆదివారంతో ముగిసాయి. సమవేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రైతుల అప్పులు పెరిగాయని, ఆత్మహత్యలు కూడా పెరిగాయని, దేశంలో లక్ష మంది పైనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నాం న్నారు. మరో మూడు లక్షల మంది కార్మికులు, కౌలు రైతులు 50వేల మంది చదువుకున్న యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇవి కేవలం ప్రభుత్వం చెప్పిన అధికారిక లెక్కలు మాత్రమేనని అయితే వీటికి తోడు దేశంలో మహిళలు, దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలు బారాలు భరించలేక బలవుతున్నారన్నారు. ఇంతటి దుర్మార్గమైన పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటుంటే, వాటికి భరోసానివ్వడం పక్కనపెట్టి, ప్రజలు బయటికి రాలేని కరోనా లాక్ డౌన్ సందర్భంలో రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను, కార్మికులకు వ్యతిరేకంగా కార్మిక కోడ్లను ఈ ప్రభుత్వం తీసుకొని వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాల పైన సంవత్సరం పైగా ఢిల్లీలో రైతు మహా ఉద్యమాన్ని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నడిపామన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలో-నూ రైతు వ్యతిరేక ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని వాటికి తగిన గుణపాఠం నేర్పాలన్నారు. ఎఐకెఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు హన్నన్ మొల్ల మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల కారణంగా వ్యవసాయం సంక్షోభంలోపడి నలుగుతోందన్నారు. వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు అర్థాకలితో ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందన్నారు. సమావేశంలో ఎఐకెఎస్ అఖిల భారత ఆర్థిక కార్యదర్శి కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షులు టి.సాగర్, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఐక్యంగా ఉద్యమించండి

- పంట నష్టాన్ని పరిశీలించిన ఎఐకెఎస్ బృందం

కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో నష్టపోయిన పత్తి మిరప పంటలను అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఆర్థిక కార్యదర్శి కృష్ణ ప్రసాద్, జాతీయ నాయకులు నితీష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ ఆదివారం పరిశీలించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటల ఖర్చులు బాగా పెరిగాయని, దిగుబడి తగ్గిందని, ధరలు గిట్టుబాటుగా లేకపోవడం వల్ల వ్యవసాయం చేయలేకపోతున్నామని వాపోయారు. పత్తి పంటకు ఎకరాకు రూ.40,వేలు పెట్టుబడి పెడితే, రెండు క్వింటాళ్ల కన్నా దిగుబడి పెరగడం లేదన్నారు. క్వింటాకు కేవలం రూ.6వేలు మాత్రమే రావడంతో అప్పుల పాలవుతున్నామని తెలియజేశారు. మిరప ఎకరాకు రూ.70 వేల నుండి రూ.80 వేలు పెట్టుబడి పెడితే మూడుసార్లు కోతకు రావాల్సిన పంట కేవలం ఒకసారి మాత్రమే వచ్చి మిగిలింది ఎండిపోతోందన్నారు. రూ.లక్ష పెట్టుబడికి రూ.20 వేలు మాత్రమే వచ్చి రైతులు బతకలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత కిసాన్ సభ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం మాట్లాడుతూ రైతులుగా బాధపడుతూ పొలంలోనే కూర్చుంటే సమస్యలు పరిష్కారం కావని, రైతులంతా కలిసి సంఘంగా మారి, పోరాటం చేసే పద్ధతులను ఎంచుకొని న్యాయం జరిగే వరకూ పోరాడాలని, సంఘం ద్వారా మాత్రమే మన సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని, రైతు ఉద్యమం రైతులకు తోడుగా ఉంటుందని వారు తెలిపారు.



కర్నూలు మండలం ఉల్చాలలో రైతులతో మాట్లాడుతున్న ఎఐకెఎస్ నాయకులు విజూకృష్ణన్, తదితరులు

పేదోడి ఆత్మగౌరవం జగన్

- సాధికారత నినాదం కాదు విధానం

- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వైసిపి పెద్దపీట

- సామాజిక బస్సు యాత్రలో మంత్రులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

పేద ప్రజల ఆత్మగౌరవం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర మంత్రులు ఆదిమూలం సురేష్ అన్నారు. రాష్ట్రంలో పారదర్శక జవాబుదరితన పాలనకు నాలుగున్నర ఏళ్లు పూర్తయిందన్నారు. పేద ప్రజల పట్ల ముఖ్య మంత్రికి ఉన్న నిబద్ధతను చాటిందన్నారు. అన్ని రంగాల్లో సాధికారత లభించిందన్నారు. విద్యా రంగంలో నాడు నేడు, అమ్మ ఒడి, విద్యా కానుక వంటి అనేక కార్యక్రమాల ద్వారా రూపురేఖలు మారాయన్నారు. ఇంగ్లీష్ మీడియం లో చదివిన విద్యార్థులు ఐక్యరాజ్యసమితి లో ఆంధ్రప్రదేశ్ ఉనికిని చాటారన్నారు. సాధికారత అంటే ఇది కాదా అన్నారు. ప్రజల్లో కులమత చిచ్చులను రేపేందుకు ప్రతిపక్ష తోడేళ్ల గుంపు ప్రయత్నం చేస్తుందన్నారు. సాధికారత అంటే నినాదం కాదని విధానమని భావించడం వ్యక్తి ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో 99శాతం హామీలను నెరవేర్చి రూ.2.50 లక్షల కోట్లను ప్రజల ఖాతాకు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నిబద్ధతతో పనిచేసే ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌ను మరోసారి గెలిపించుకోవాలన్నారు.మాజీ మంత్రి అనిల్ యాదవ్ మాట్లాడుతూ సీమ కోస్తా ఉత్తరాంధ్రలో సాధికారత యాత్ర ఉత్సవంలా సాగుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలకు జగనన్న పెద్దపీట వేశారన్నారు. గత ప్రభుత్వంలో మైనారిటీలకు ఎలాంటి పదవులు దక్కలేదన్నారు. నేటి ప్రభుత్వంలో ఒక డిప్యూటీ సిఎం నలుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎమ్మెల్సీలు అనేక రాజకీయ పదవులు దక్కాయన్నారు. పేదవాడి నిజమైన ఆత్మగౌరవాన్ని పెంచింది జగనేనన్నారు. గత ప్రభుత్వంలో ప్రతి చిన్న పనికి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల గుమ్మం వద్దకు చెప్పుల అరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు పేదవాడి ఇంటి గుమ్మంలోకి అన్ని పథకాలు వచ్చి చేరుతున్నాయన్నారు. హఫీస్ ఖాన్‌ను మీ బిడ్డలా భావించాలని, మంచి చేసి ఉంటే పెద్ద బిడ్డల ఆశీర్వదించండి అని, పొరపాటు జరిగి ఉంటే చిన్న బిడ్డలా క్షమించి ఆదరించాలని కోరారు. ఏ చిన్న కష్టం వచ్చినా నష్టం వచ్చినా సైనికునిలా అండగా ఉండే హఫీజ్ ఖాన్ ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా జగనన్న నాయకత్వంలో పార్టీ జెండాను భుజానికి ఎత్తుకొని కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలబడ్డానని అన్నారు. జగనన్న గెలుపు కోసం 18 నుండి 20 గంటలు పనిచేయడానికైనా, చివరికి ప్రాణాలు ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నానన్నారు. ముస్లింల ఉనికిని ప్రశ్నించే ఎన్‌ఆర్‌సిని వ్యతిరేకిస్తూ జగనన్న దృష్టికి సమస్యను తీసుకెళ్లి అసెంబ్లీలో తీర్మానం చేశానని గుర్తు చేశారు. నగరంలో రూ.120 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేమన్నారు. భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి అభిమానాన్ని కురిపిం చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో వైసిపి జిల్లా అధ్యక్షులు మేయర్ బివై. రామయ్య, ఎంపీ సంజీవ్ కుమార్ రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాషా, కర్నూలు నియోజకవర్గ అబ్జర్వర్ కర్ర హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, కెడిసిసిబి చైర్మన్ విజయ మనోహరి, వైసిపి నాయకులు అహ్మద్ అలీ ఖాన్, డిసిఎంఎస్ చైర్పర్సన్ సిహెచ్ శిరోమణి మద్దయ్య, నగర అధ్యక్షురాలు సిత్ర సత్యనారాయణమ్మ, కార్పొ రేటర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

కలుషిత ఆహార నియంత్రణే లక్ష్యం

- నూతనంగా అమల్లోకి టిపిఆర్ విధానం

- రీయూజ్డ్ కుకింగ్ ఆయిల్ సేకరణకు ప్రత్యేక చర్యలు

- అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కూర్మా నాయకులు



ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సమాజంలో కలుషిత ఆహార నియంత్రణే ప్రధాన లక్ష్యమని కర్నూలు అసిస్టె ంట్ ఫుడ్ కంట్రోలర్ కె.కూర్మా నాయకులు అన్నారు. జిల్లాలో కలుషితహార నియంత్రణ విషయంలో చేపడుతున్న చర్యలు గురించి ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన మాట్లాడారు...

కలుషిత ఆహారాన్ని నియంత్రించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎఎఫ్‌సి: జిల్లాలో కలుషిత ఆహార నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలను చేపడుతు న్నాం. ప్రధానంగా హోటల్లు, డాబాలు, తినుబం డారాలు తయారీ కేంద్రాలలో వంట నూనెను పదేపదే వినియోగి స్తున్నారు. ఇలా వినియోగించిన వంటనూనెను పదేపదే వినియోగించడం ఆరోగ్యానికి హానికరం. ఇలాంటి నూనె వినియో గాన్ని నియంత్రించడానికి టిపిఆర్ ప్రామాణిక మిషన్లను కొత్తగా ప్రవేశపెట్టాం.

టిపిఆర్ మిషన్ల వల్ల ఉపయోగం ఏంటి?

ఎఎఫ్‌సి: టిపిఆర్ మిషన్లను వల్ల రియూజ్డ్ కుకింగ్ ఆయిల్ వినియోగం ఎంత ప్రమాణం దాటితే ఆరోగ్యానికి హానికరం అన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో ప్రమాణాన్ని మించి ఉన్న ఆయిల్‌ను గుర్తించేందుకు ఈ మిషన్ ఉపయోగపడుతుంది.

టిపిఆర్ ప్రమాణం ఎంత దాటితే ఆరోగ్యానికి హానికరం?

ఎఎఫ్‌సి: టిపిఆర్ మిషన్ ను రీయూజ్డ్ కుకింగ్ ఆయిల్ లో ముంచి నాణ్యతను కొలుస్తారు. ప్రమా ణం 25 మించితే అలాంటి రీయుజుడ్ కుకింగ్ ఆయి ల్ కలుషితమైనదిగా నిర్ధారిస్తారు. అలాంటి ఆయి ల్‌ను వంటల తయారీకి వినియోగించడం నేరం.

25 టిపిఆర్ ప్రమాణం కంటే అధికంగా ఉన్న ఒంటరిని నూనె వినియోగిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎఎఫ్‌సి: టిపిఆర్ ప్రమాణం 25 దాటిన వంటనూనెను వినియోగిస్తే ఫుడ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం వారిపై కేసును నమోదు చేసి జెసి కోర్టుకు ప్రవేశపెడతాం. ఈ నేరం కింద రూ.ఆరు లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

రీ యూజుడ్ కుకింగ్ ఆయిల్ ను వినియోగించకుండా ప్రభుత్వం ఏమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందా?

ఎఎఫ్‌సి : అవును ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసింది. వినియోగించిన వంట నూనెను వ్యాపారుల నుంచి సేకరించి దానికి ప్రతిఫలంగా నగదును సదరు వ్యాపారులకు అందజేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. అందుకోసం జిల్లాలో ప్రత్యేకంగా స్టార్ గ్లోబల్ ఏజెన్సీని నియమించింది. ప్రస్తుతం ఆ ఏజెన్సీ వినియోగిత అలాంటి వంటనూనెను సేకరించ డానికి హోటళ్లలో, ప్రధాన ఆహార తయారీ కేంద్రాల్లో ఒక డబ్బాను ఏర్పాటు చేసింది. ఆ నూనెను సేకరించి ఏజెన్సీ వారు సదరు హోటల్ యాజమాన్యానికి లీటరు నూనెకు రూ. 25 చెల్లిస్తోంది. సేకరించిన నూనెను ఏజెన్సీ వారు బయో డీజిల్ తయారీకి వినియోగిస్తోంది. వినియో గించిన వంటనూనెను ఆహార పదార్థాల తయారీకి తిరిగి వినియోగించే అవకాశం లేకుండా చేస్తుంది.



నెలలో కనీసం ఎన్ని కేసులు శాంపిల్స్ తీస్తున్నారు?

ఎఎఫ్‌సి : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతినెల కలుషిత ఆహార అనుమానం ఉన్న కనీసం 12 శాంపిళ్లను సేకరించి విశ్లేషణ కోసం ఫుడ్డు లేబరేటరీకి పంపాలి. ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేస్తున్నాం. కల్తీ ఆహారాన్ని తయారు చేయటం, అమ్మటం నేరం. దాన్ని నిరోధించడానికి ప్రజలు సహకరించాలి.



మెగా డిఎస్‌సి విడుదల చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే మెగా డిఎస్‌సి విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ నవీన్ పాటి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ , యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవికుమార్,నవీన్ పాటి మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నారన్నారు. అనేక పాఠశాలలు కూడా ఏకోపాధ్యాయ పాఠశాలలుగా నడుస్తున్నాయన్నారు. పాఠశాలలో విద్యాబోధనకు ఇబ్బంది లేకుండా వెంటనే మెగా డిఎస్‌సిని విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి కమిషన్ నివేదికను ప్రభుత్వం వెంటనే తెప్పించుకొని పిఆర్‌సిని కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు , పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్ ఆర్థిక కార్యదర్శి యెహోషువ జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, ఇబ్రహీం, లక్ష్మీదేవి, దుర్గాప్రసాద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

ప్రజాశక్తి-తుగ్గలి: తుగ్గలి పోలీస్ స్టేషన్‌ను పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సా యంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన పోలీసులకు శాంతిభద్రతలపై కొన్ని సూచనలు, సలహాలు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సమయం ప్రారంభమవుతుందని అందువల్ల గ్రామాలలో శాంతి భద్రతలపై పోలీసులు ప్రత్యేక నిఘా వేసి ఉండాలని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలిపారు. ముఖ్యంగా పేకాట, మట్కా , కర్ణాటక మద్యం తదితర వాటిపై నిఘా వేసి ఉంచాలని తెలిపారు. సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

చెవిలో పూలతో వినూత్న నిరసన



కర్నూలు ధర్నాచౌక్‌లో చెవిలో పూలతో వినూత్న నిరసన

6వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె, నిరసన దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె అర్వరోజుకు కొనసాగింది. కర్నూలు నగరంలో ధర్నాచౌక్‌లో 6వరోజు వినూత్న రీతిలో చెవిలో పూలు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, ఎఐటియుసి నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ లు మాట్లాడారు. అంగన్వాడీలను జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగాలకు అందరూ హాజరు కాకపోతే 10వ తరగతి పాస్ అయిన వారు అంగన్వాడీ టీచర్లుగా నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేస్తారని తెలంగాణ కన్నా 1000 అదనంగా ఇస్తానని చెప్పి ఇప్పుడు మంత్రివర్గం చర్చలకు పిలిచి ఒక్క రూపాయి కూడా అంగన్వాడీలకు పెంచమని చెప్పడం చాలా దారుణమని అన్నారు. జగనన్న ఏ హామీలు అయితే ఇచ్చారో ఆ హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్ర చేస్తున్న సమయంలో మీరు ఇచ్చిన హామీనే వారు అడుగుతున్నారని హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షల ఇవ్వాలని, కోరారు. అంగన్వాడి ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని ఈ రకమైన పద్ధతే కనక పాటిస్తే రాబోవు కాలంలో ఇంటికి పంపడం తప్పదని వారు హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్చలు జరిపి వారికి సమస్యలు పరిష్కరించాలని లేదంటే అన్ని రాజకీయ పార్టీలను విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు సిఐటియు నగర అధ్యక్షులు నరసింహులు, కామేశ్వరి, బాలదుర్గమ్మ, నాగమణి,మహేశ్వరి, చౌడేశ్వరి, సునంద రాధిక పాల్గొన్నారు.



పత్తికొండలో



గూడూరులో ...నిరసన

పత్తికొండ : అంగన్వాడీ టీచర్లు ఆయాలకు న్యాయమైన కోరికలను తీర్చాలని సిఐటియు పత్తికొండ మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. అంగన్వాడి హెల్పర్స్ మండల కార్యదర్శి కాంతమ్మ, అధ్యక్షులు పద్మజ నిరాహార దీక్షలు కూర్చున్న వారికి పూలమాల వేశారు. సిఐటియు మండల అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్ మహమ్మద్ పాల్గొన్నారు.

గూడూరు : గూడూరులో సిఐటియు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కూర్చున్న 300 మంది అంగన్వాడీ కార్మికులకు గూడూరు టిడిపి పట్టణ కన్వీనర్ గజేంద్ర గోపాల్, జిల్లా నాయకులు సుందర్రాజు ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తాము అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అంగన్వాడి నాయకులు, సుహాసిని, అరుణ, రజియా, హైమావతి, సిఐటియు నాయకులు జె. మోహన్, జిపి ఈరన్నలు టిడిపినాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతిని, మనిషిని ప్రేమించిన విశ్వనాథ

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్ : ప్రకృతిని, మానవసంబంధాలను వేయిపడగల నవలలో విశ్వనాథ చాలా గొప్పగా వర్ణించారని శాతవాహన విశ్వవి ద్యాలయం అతిధి ఉపన్యాసకులు డాక్టర్ గంధ్ర లక్ష్మణరావు అన్నారు. పండుగ సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా 'సాహితీ సదస్సు' ఆధ్వర్యంలో పండగ సుబ్బారెడ్డి స్మారక ఉపన్యాసంగా 'విశ్వనాథ సత్యనారాయణ వేయి పడగల నవల సనాతన ధర్మ' అనే అంశం మీద నిర్వహించారు. కర్నూలు పింగళి సూరన తెలుగు తోటలో కురాడి చంద్రశేఖర కల్కూర అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ గంధ్ర లక్ష్మణరావు మాట్లాడుతూ మనిషి నిత్య జీవన విధానాల్లో ఉంటున్న బంధాలు, ప్రకతి ప్రేమ ఆత్మీయతలు నైతిక ప్రవర్తనలు విచ్ఛిన్నం కావడం పట్ల జెఎస్‌ఆర్‌కె శర్మ ప్రారంభోపన్యాసంలో విశ్వనాథ పాండిత్యాన్ని కొనియాడారు. పండుగ సుబ్బారెడ్డి కుటుంబ మిత్రులు విద్యాధర్ మాట్లాడుతూ పండుగ సుబ్బారెడ్డి విశ్వనాథ వారి సాహిత్యాన్ని విశేషంగా చదివారన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు సమచితముగా ఉందని అన్నారు. మైనారిటీ కమిషనర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఒక జీవితానికి సరిపడా చక్కటి సారాంశాన్ని సందేశాన్ని ఈ ఉపన్యాసం ద్వారా విన్నామన్నారు. విజయమ్మలను సభాధ్యక్షులు ఘనంగా సత్కరించారు. అఖిలభారత కరివేన సత్రం వారి సౌజన్యం తో జరిగిన కార్యక్రమాన్ని డాక్టర్ దండే బోయిన పార్వతి దేవి సమన్వయం చేశారు.కావెం సుబ్బలక్ష్మి , ఎలమర్తి రమణయ్య, ఇనయితుల్లా, డాక్టర్‌చంద్రమౌళిని, సీతామహాలక్ష్మి, పసుపులేటి నీలిమ, సూర్య శ్రీ, సునీత, ఎం.లక్ష్మయ్య, దామోదర్ రెడ్డి, డాక్టర్ పోతన, పుల్లారెడ్డి, హరిచంద్ర రెడ్డి సుబ్రమణ్యం , డాక్టర్ వెంకటరెడ్డి మల్లు, రఘు డాక్టర్ సూర్యనారాయణ, మురళి పాల్గొన్నారు.



పండుగ సుబ్బారెడ్డి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న గంధ్రలక్ష్మణరావు , తదితరులు



ఏడో రోజూ న్యాయవాదుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

భూ యాజమ్యాన్య హక్కు చట్టం-2022 ను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏడు రోజులుగా ధర్నా చౌక్ లో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షలలో బాబుసాజెట్స్, పి. ఆఖబల్ల, శ్రీనివాసులు కూర్చున్నారు. న్యాయవాదుల సంఘం ప్రెసిడెంట్ నాగభూషణంనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ జిఒను రద్దు చేయాలని కోరారు. రద్దు చేసేదాక దీక్షలు చేస్తామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగి రావలని కోరారు. లేనిపక్షంలో ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. భూహక్కు చట్టం వల్ల గిరిజనులు, దళితులు, రైతాంగ వ్యవస్థ సర్వహక్కులు కోల్పోవడంతో కార్పొరేట్‌లకు భూములు అప్పజెప్పే ఆలోచనలో ప్రభుత్వాలు ఉన్నా యన్నారు.ప్రధాన కార్య దర్శి సెక్రటరీని చక్రపాణి, సీనియర్ న్యాయ వాదులు నిర్మలమ్మ, ము రళి, చంద్రుడు, తిరుపతయ్య, మహబుల్‌బాష, మొహన్‌రెడ్డి, శాంతకు మార్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం స్పందన సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో కూడా స్పందన జరుగుతుందన్నారు.

సంగాలలో అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి- సి బెళగల్ : సి బెళగల్ మండలం సంగాలలో కర్ణాటక అక్రమ మద్యం అమ్ముతుండగా ఎస్ఐ మన్మధ విజయ్ ఆదివారం పట్టుకున్నారు. అతడి దగ్గర నుండి 90 ఎం ఎల్ టెట్రా 35 పాకెట్లు స్వాధీనం చేసుకొని కేసునమోదు చేశారు. అక్రమ మద్యం అమ్మినా, విక్రయించినా, ఇసుక, ఎర్రమట్టి అక్రమంగా రవాణా చేస్తున్నా ఎవరికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాదిగలకు రాజకీయాల్లో స్థానం కల్పించాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-మద్దికేర : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాల్లో స్థానం కల్పించాలని ఎపిఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఆదివారం ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మద్దికేరలో రాజకీయ సమన్వా య మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలను ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతున్నారన్నారు. మాదిగలను ఎబిసిడిలుగా వర్గీకరణ చేయాలన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాబో యే ఎన్నికలలో మాదిగలకు రాజకీయంలో అవకాశం ఇవ్వాలని కోరారు. జనవరి 20న కడపలో జరిగే మాదిగల రాజకీయ సమ్మేళన మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారను. జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, తాలూకా అధ్యక్షులు ఆనందం, మండల అధ్యక్షులు రాము, పాల్గొన్నారు.

బేతాల బడేసాపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


పరామర్శిస్తున్న టిడిపి మైనట్టి నాయకులు

బేతాల బడేసాపై దాడి హేయమైన చర్య అని ఎమ్మిగనూరు నియోజ కవర్గ మైనార్టీ సెల్ టిడిపి హుస్సేన్ సాహెబ్ ప్రధాన కార్యదర్శి తురెగల్ నజీర్ అహ్మద్, టిడిపి నేతలు పేర్కొన్నారు. వైసిపి నాయకుల దాడిలో గాయపడి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకుడు బేతాల బడేసాబ్‌ని ఎమ్మిగనూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ టిడిపి హుస్సేన్ సాహెబ్ ప్రధాన కార్యదర్శి తురెగల్ నజీర్ అహ్మద్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కర్నూలు పార్లమెంట్ టిడిపి మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి బేతాల బడేసాబ్‌ని శనివారం సాయంత్రం తన పొలంలో పనులు చేసుకుంటూ ఉండగా గోనెగండ్ల గామానికి చెందిన వైసిపి నాయకుడు నాగేష్ నాయుడు అనుచరులు రెక్కీ నిర్వహించి విచక్షణా రహితంగా కర్రలతో ఆయనపై దాడి చేసినట్లు వారు ఆరోపించారు. ప్రశ్నించే వారిపై దాడులు చేయడం దారుణం అని పేర్కొన్నారు. బేతాల బడేసాబ్ పై దాడులు చేసిన వైసిపి నాయకులపై వెంటనే పోలీసులు అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హాజీ బడేసాబ్, సలాం, దాదా, సలీం, మున్నా, ఫరీద్, మోసిన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

'సీమ పిలుపు'కు పురస్కారం

ప్రజాశక్తి - ఆదోని


సన్మానము చేసిన దృశ్యం

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల్లో ఆదోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు రమాదేవి రచించిన 'సీమ పిలుపు' కవితకు ప్రపంచ రికార్డు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి పిల్లంగోళ్ళ లక్ష్మి, శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ ఛైర్మెన్, సినీగేయ రచయిత కత్తిమండ ప్రతాప్ హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం కవి సమ్మేళనం నిర్వహి ంచారు. ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో కవితా పఠనం విభాగంలో సీమ పిలుపు అనే కవితతో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి సి రమాదేవిని శ్రీశ్రీ కళావేదిక ప్రముఖులు అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ టాలెంట్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, టీఎన్ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్ (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ), కల్చరల్ టాలెంట్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు చేస్తున్నట్లుగా ధృవీకరిస్తూ ప్రపంచ రికార్డు నమోదు ప్రశంస పత్రం అందజేశారు. అనంతరం మెమెంటో, శాలువ పూలమాలతో సత్కరించారు. సి.రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ రికార్డు నమోదు ప్రశంస పత్రం, జ్ఞాపికను అందుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. రమాదేవికి పలువురు రాజకీయ వేత్తలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, గురువులు, కమ్మరచేడు గ్రామ సర్పంచ్, గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, విద్యార్థులు అభినందించారు.

మైనార్టీ నాయకుడిపై దాడికి టిడిపి ఖండన

ప్రజాశక్తి - గోనెగండ్ల


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

గోనెగండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు బేతాల బడేసాహెబ్‌పై వైసిపి నాయకుల దాడి గర్హనీయమని టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్ ఉపాధ్యక్షుడు ఎన్‌వి. రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ రమేష్ నాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని టిడిపి కార్యాలయంలో దాడిని ఖండిస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని విమర్శలను చేసిన వారిపై ప్రతి విమర్శ చేసి ఎదుర్కోవాలి కానీ దాడులు చేయడం సరికాదన్నారు. దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు గంజహళ్లి వెంకటకృష్ణమనాయుడు, సర్పంచ్ హైమావతి, శ్రీధర్ నాయుడు, కైరవాడి తిమ్మారెడ్డి, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, అచ్చు గట్ల ఫక్రుద్దీన్, నూర్ అహమ్మద్ నాగేశ్వరరావు, చేపల చంద్ర,పెద్దమరి వీడు చిన్న అబ్దుల్లా,కొత్తింటి ఫక్రుద్దీన్,వినోద్ కుమార్ పాల్గొన్నారు.

వైద్యశాఖలో ఆశాలే కీలకం

- క్షేత్రస్థాయిలో అన్ని పనులూ చేయాల్సిందే - పలు డిమాండ్లతో 18న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు (ఫైల్)

గ్రామస్థాయిలో ఎలాంటి ఆరోగ్య సేవలూ అందాలన్నా ఆశా కార్యకర్తలే కీలకంగా ఉంటున్నారు. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రజారోగ్యానికి వారు కృషి చేస్తున్నారు. చేసే పని కొండంత వారికి ఇచ్చేది మాత్రం గోరంత... కేవలం కేంద్ర కుటుంబ సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే ఆశా కార్యకర్తలు చేయాల్సి ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యక్రమాలూ చేయిస్తోంది. ఆశాలకు మంచి వేతనాలు ఇస్తున్నారా అంటే అదీ లేదు. నెలకు రూ.10 వేలు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా అందులో కేంద్రం వాటా రూ.7 వేల వరకు ఉండగా, రాష్ట్రం చెల్లిస్తుంది రూ.3 వేలే. ఈ వేతనాలు కూడా సకాలంలో వస్తాయన్న నమ్మకం లేదు. కేంద్రం వాటా ఒకసారి చెల్లిస్తే, రాష్ట్రం వాటా మరోసారి చెల్లిస్తోంది. రెండు కలిపి ఏనాడూ చెల్లించరు. అది ప్రతి నెలా వస్తుందని భావించినా పప్పులో కాలేసినట్లే. ప్రతి 3 నెలల బడ్జెట్‌కు ఆధారంగా వీరికి వేతనాల చెల్లింపులు ఉంటాయి. వారి ఉద్యోగాలకు గ్యారంటీ కూడా ఉండదు. అధికారులు చెప్పిన మాట వినని ఆశాలను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న పనిభారం కష్టమో, నష్టమో భరిస్తూ వెట్టి చాకిరీకి గురవుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం వీరి సమస్యలపై దృష్టి పెట్టాల్సి ఉంది.

ఎన్నో కష్టాలు...

ఆశావర్కర్లు ఇంటింటికీ తిరిగి జ్వరపీడితులను గుర్తిస్తారు. వీరికి ఎలాంటి గ్లౌజులు, శానిటైజర్లు, మాస్కులు, వంటి కనీస భద్రత కిట్లను కూడా వైద్యశాఖ అందించలేదు. ఎంతోమంది కరోనా బారిన పడ్డారు. కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమంలోనూ ఆశాలు కీలకపాత్ర పోషించారు. ఇక కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నుంచి చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడంలోనూ వీరు కీలకం. అలాగే విషజ్వరాలు ప్రబలకుండా గ్రామస్థాయిలో స్థానికులను చైతన్యం చేయాల్సి ఉంది. గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించడం, ఎలాంటి సమస్యలూ లేకుండా చూడడం వంటి బాధ్యతలు ఆశాలు చేపడుతున్నారు. ప్రజలకు చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినా ఆయా ప్రాంతాల్లో పర్యటించి సేవలు అందిస్తున్నారు. హోం ఐసోలేషన్‌లో ఉన్న కరోనా బాధితులకు వైద్య సేవలు అందించిన చరిత్ర ఆశాలకు ఉంది.

ఉద్యమాల దిశగా...

ప్రస్తుతం ఆశాలు అన్ని వైద్య పథకాల అమలులో ఎంతో కష్ట పడుతున్నారు. ఆశాలపై అధిక భారం వేసి పైస్థాయి సిబ్బంది తప్పించుకుంటున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పెరిగిన పనికి తగ్గట్లు తమకు రూ.26 వేల వేతనాలు చెల్లించాలని ఆశాలు కోరుతున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆశాలకు వర్తించకుండా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ చర్యలను ఆశాలు వ్యతిరేకిస్తున్నారు. ఆశాలు రెగ్యులర్ ఉద్యోగులు కాకపోయినా చివరకు రేషన్ కార్డు కూడా తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కరోనా కాలంలో ఆశాలకు రూ.50 లక్షల బీమా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రిటైర్మెంట్ తర్వాత రెగ్యులర్ ఉద్యోగుల్లాగా ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం కొంత కాలంగా రాష్ట్రస్థాయి ఉద్యమాలు చేపడుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇన్స్యూరెన్స్, సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పని భారం తగ్గించాలని కోరుతూ ఈనెల 18న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నారు.

ప్రధానంగా డిమాండ్లు

1. పనికి తగ్గట్లు రూ.26 వేల వేతనాలు చెల్లించాలి. ఇన్స్యూరెన్స్, సెలవులు, రిటైర్డ్ బెనిఫిట్స్, పని భారం తగ్గించాలి.
2. 14 రకాల కొత్త, కొత్త యాప్‌లు పెట్టి పని భారం పెంచుతున్నారు. మానసిక ఒత్తిడికి గురై అనారోగ్య పాలవుతున్నారు. అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదు. తమ కుటుంబంలో ఉద్యోగావకాశాలు కల్పించాలి.
3. ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, నష్టపరిహారం చెల్లించే విధంగా జిఒలు చేయాలి.
4. తక్షణమే క్యాజువల్ లీవులు, మెడికల్ లీవులు, మెటర్నిటీ లీవులు మంజూరు చేయాలి.
5. రిటైర్మెంట్ 62 సంవత్సరాలు కొనసాగించాలి. 6. ఇన్స్యూరెన్స్ రూ.20 లక్షలు ఇవ్వాలి.

అంగన్వాడీలపై సీఎం జగన్ నిరంకుశ ధోరణి


మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

న్యాయమైన డిమాండ్ల పరిష్క రించమని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీలపై కక్ష కట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరంకుశ, పెట్టుబడి దారి విధానాలకు నిదర్శనమని ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాయుడు విమర్శించారు. ఆదివారం ఆదోనిలోని స్వగృహంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి తీరా అధికారంలో వచ్చాక మాట తప్పారన్నారు. అంగ న్వాడీల న్యాయపోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఉంటుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వమే రాగానే అంగన్వాడీ డిమాండ్ల పరిష్కారానికి, వారి సంక్షేమానికి పూర్తి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పంటల తెగుళ్లపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పురుగు మందుల కంపనీ అయినా నాగర్జున పెస్టిసైడ్స్ వారిచే గోనెగండ్ల మండలంలోని పెద్దనేలటూరు గ్రామంలో రైతులకు పంటల్లో వచ్చే చీడపీడలపై, తెగుళ్లపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆ కంపెనీకి చెందిన ఎపి ఆర్‌డిఒ శ్రీకాంత్, ఆర్ఎంఎం శ్యాంసుందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మిరప పంటలో వచ్చే చీడపీడా, తెగుళ్ల నివారణకు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. నాగార్జున కంపెనీలో ఆస్కార్ అనే తెగుళ్ళ మందులు వాడడంతో తెగుళ్ల నివారించి అధిక దిగుబడులు పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఎం అజయ్, కే రంగస్వామి, రైతుల తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న నాగర్జున పెస్టిసైడ్స్ ఏపీ అర్ డి ఓ శ్రీకాంత్

చదువుతోపాటు క్రీడల్లోనూ ఆణిముత్యాలే..

జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ప్రశంసా పత్రాలను అందుకొటూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు. స్థానిక, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తాచాటుతూ గోనెగండ్ల మోడల్ స్కూల్‌కు మెడల్స్ తీసుకొస్తు న్నారు. అయితే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ, అలాగే క్రమ శిక్షణలోనూ ఉండేందుకు ఇక్కడి పాఠశాల ప్రిన్సిపల్ పాత్ర కీలకం అని పలువురి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసిస్తున్నారు.



గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అన్ని ప్రమాణాలతో కార్పొరేట్‌కు ధీటుగా ఆంగ్ల మాధ్యమంతో కూడిన విద్యను అందజేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మోడల్ పాఠశాలల ఏర్పాటుకు 2012లో శ్రీకారం చుట్టింది. మండల కేంద్రమైన గోనెగండ్లకు సమీపంలో గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద 2013లో ఏపీ మోడల్ పాఠశాల ఏర్పాటు అయింది. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థిని విద్యార్థులు ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో కొంతమంది విద్యార్థులు చదువులో రాణించ డంతోపాటు వివిధ రకాల క్రీడల్లోనూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలలో రాణిస్తూ ఉన్నతాధికారుల నుంచి పథకాలు ప్రశంసా పత్రాలను పొందుతూ పాఠశాలకు వన్నె తెస్తున్నారు. గోనెగండ్ల మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ ఆదివారం ప్రజాశక్తితో మాట్లా డుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాష్ట్రస్థాయితో పాటు జాతీయస్థాయిలో రాణించడం వారి సర్వతోముఖాభివృద్ధికి నిదర్శనమని అన్నారు.

గోనెగండ్ల మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒక పక్క చదువులో రాణిస్తూ మరోపక్క వివిధ క్రీడాంశాల్లో జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తూ వారు మరెన్నో విజయాలను సాధించి పాఠశాలకు పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తెచ్చి మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షిస్తున్నారు.

జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో..



ఇటీవల చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన 42వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి 11 మంది క్రీడాకారులతో కూడిన టీంలో గోనెగండ్ల ఎపి మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న టి నరేంద్ర నాయుడు పాల్గొన్నాడు. అక్టోబర్ 15వ తేదీ నుంచి 19 వరకు జరిగిన జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ పోటీలలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచాడు.

400 మీటర్ల రాష్ట్రస్థాయిలో..



జూనియర్ ఇంటర్ చదువుతున్న మరో విద్యార్థి సి మహేంద్ర డిసెంబరు 14న గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ మీట్ రిలే 4*400 విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

కె గణేష్ ఆచారి అనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి డిసెంబర్ 11న ఏలూరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ త్రో బాల్ స్టేట్ మీట్ పోటీలలో అత్యంత ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచాడు. అంతేకాకుండా ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొనబోతున్నాడు.




పాల్గొన్న ఎమ్మెల్యే, తిక్కారెడ్డి, ఎంపి, టిడిపి నాయకులు

ఘనంగా భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో కురువల ఆరాధ్య గురువైన భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి నాయకులు రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి హాజరుకాగా వారికి డప్పు వాయిద్యాలతో బాణా సంచా పేల్చి గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రముఖులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కురువ కులస్థుల ఐక మత్యంతో కలిసి మెలసి ఉండడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ ముక్కరన్న, టిడిపి సీనియర్ నాయకులు మాలపల్లి సత్యనారాయణ రెడ్డి, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చావిడి వెంకటేష్, అబ్దుల్, లింగప్ప, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీ రామ మందిర ప్రారంభోత్సవానికి

పీఠాధిపతులకు ఆహ్వానం

ప్రజాశక్తి - మంత్రాలయం

అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి పీఠాధిపతులకు ఆహ్వానం అందింది. ఆదివారం విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ వెంకట్ రామయ్య, జాయింట్ సెక్రటరీ శ్రీ ప్రాణేష్‌తో పాటు విశ్వహిందూ పరిషత్ సభ్యులు శ్రీ మఠం చేరుకున్నారు. రాఘవేంద్రస్వామి దర్శన అనంతరం పీఠాధిపతులను కలుసుకొని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా విహెచ్పి సభ్యులు మాట్లాడుతూ రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి పీఠాధిపతులను ఆహ్వానించిన అదృష్టం కలిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు వారికి శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.



భిక్షాటన చేస్తూ..

- 6వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన


ఆలూరులో కళ్ళకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు


బిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు


వంటవార్పు చేస్తున్న అంగన్వాడీలు


ఎమ్మిగనూరు: కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు


నీరసంతో పడిపోయిన అంగన్వాడీ టీచర్..

ప్రజాశక్తి - విలేకరులు

మంత్రాలయం : కనీస వేతనాలు అమలుకై అంగన్వాడీలు బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని స్థానిక ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా 6వ రోజుకు చేరింది. ఈ సంద ర్భంగా సిఐటియు మండల కార్యదర్శి హెచ్ జయరాజు ప్రాజెక్టు అధ్యక్షురాలు విశాలాక్షి ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న దుకాణాలకు వెళ్లి బిక్షం అడుగుతూ ప్రభుత్వంపై ఆందోళన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన ధర్నా శిబిరాన్ని చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి హెచ్ జయరాజు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మాట తప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట తప్పారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పి అంగన్వాడీలను మోసం చేశారని ఇలాంటి వారికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు ఆంధ్రయ్య, అనిల్, ధర్మ, అంజి తదితరులు పాల్గొన్నారు. **ఆస్పరి:** అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించక పోతే సమ్మెను మరింత ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి కష్ణమూర్తి,ఎస్ఎఫ్ ఐ మండల కార్యదర్శి రవి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు జ్యోతి, సరోజ, ప్రమీల, విజయలక్ష్మి, పద్మ,రాధ, విశ్వ కుమారి, చిట్టెమ్మ,శ్రీదేవి, గీతా వాణిలు పాల్గొన్నారు. **ఆలూరు:** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా వైసిపి ప్రభుత్వం విస్మరించిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వినూత్నంగా కళ్ళకు గంతలు కట్టుకుని మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా నాయిబ్రహ్మణ సాధికారత కమిటీ కన్వీనర్ గూళ్యం వీరేశ్, టిడిపి నాయకులు హొూసళ్ళి సిద్ధప్ప తదితరులు మద్దతు తెలిపారు. సిఐటియు తాలూకా నాయకులు కృష్ణ, యూనియన్ తాలుకా కార్యదర్శి జయశ్రీ, నాయకులు భారతి, లీలావతమ్మ, సరోజమ్మ, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆదోని:** అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని యు టిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి జీవిత, ఆడిట్ సభ్యులు వై రామాంజనేయులు కోరారు. ఆదివారం ఆదోనిలోని శ్రీనివాస సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన 6వ రోజు సమ్మెకు యుటిఎఫ్ మద్దతు ప్రకటించింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిస్కరించేంతవరకు ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కె రుద్రముని, ఆవుల బసప్ప, చాట్ల బాబు, యల్ కె బసప్ప, వై నారాయణ, సి హెచ్ పెద్దయ్య, పి రంగ నాయకులు, నాగేష్, రాముడు, ఉరుకుందయ్య పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు:** ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు కండ్లకు నల్ల రిబ్బన్ గంతలు కట్టుకొని ప్రదర్శన నిర్వహించారు. సోమప్ప సర్కిల్, వైయస్సార్ సర్కిల్, ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు పి. గోవిందు, బి. రాముడు, ఐఎఫ్టియు రాజు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి. గోవర్ధనమ్మ మాట్లాడారు. నాయకురాలు శైలజ, నాగలక్ష్మి, తులసి, మేరీ, తదితరులు పాల్గొన్నారు. **కౌతాళం :** బస్టాండ్ ఆవరణంలో అంగన్వాడీలు పిల్లజల్లులను ఇంటిదగ్గర వదిలి బస్టాండ్ ఆవరణంలోనే వంటలు చేసుకుంటూ అక్కడే తింటూ ఈ నిరసన తెలిపారు. అనంతరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడారు. దీక్షలకు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య, అంగన్వాడి నాయకులు విజయలక్ష్మి, రోజు మేరీ, కాసింబి, కామాక్షి, దీప్తి, చామండి, విజయలక్ష్మి, రాధా, అపర్ణ, చామండి, ఈ రమ్మ, గంగమ్మ, కావేరి, తదితరులు పాల్గొన్నారు.

నీరసంతో పడిపోయిన అంగన్వాడీ టీచర్..

గత ఆరు రోజుల నుండి పాల్గొన్న మండల పరిధిలోని నది చాగి అంగన్వాడీ టీచర్ సుధా నీరసంతో కళ్ళు తిరిగి కింద పడిపోయింది. అక్కడ ఉన్నవారు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించారు.


ఆదోని: మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు


ఆస్పరిలో..


మంత్రాలయం : మద్దతు తెలుపుతున్న టిడిపి నేతలు





సాగునీరు పారక వెలవెలబోతున్న 19వ ఉపకాలవ

మోడీకి హఠావో..దేశ్‌కి బచావో

- ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్
- ముగిసిన ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మోడీకు హఠావో..దేశ్‌కు బచావో నినాదంతో పోరాటాలు సాగించాలని ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశం నిర్ణయించినట్లు ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ తెలిపారు. కర్నూలులోని ఎన్.శంకరయ్య నగర్ వేదికగా ఈ నెల 15న ప్రారంభమైన ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు మూడు రోజుల పాటు సాగి ఆదివారంతో ముగిసాయి. సమవేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రైతుల అప్పులు పెరిగాయని, ఆత్మహత్యలు కూడా పెరిగాయని, దేశంలో లక్ష మంది పైనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మరో మూడు లక్షల మంది కార్మికులు, కౌలు రైతులు 50వేల మంది చదువుకున్న యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇవి కేవలం ప్రభుత్వం చెప్పిన అధికారిక లెక్కలు మాత్రమేనని అయితే వీటికి తోడు దేశంలో మహిళలు, దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలు బారాలు భరించలేక బలవుతున్నారన్నారు. ఇంతటి దుర్మార్గమైన పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటుంటే, వాటికి భరోసానివ్వడం పక్కనపెట్టి, ప్రజలు బయటికి రాలేని కరోనా లాక్ డౌన్ సందర్భంలో రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను, కార్మికులకు వ్యతిరేకంగా కార్మిక కోడ్లను ఈ ప్రభుత్వం తీసుకొని వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాల పైన సంవత్సరం పైగా ఢిల్లీలో రైతు మహా ఉద్యమాన్ని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నడిపామన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ రైతు వ్యతిరేక ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని వాటికి తగిన గుణపాఠం నేర్పాలన్నారు. ఎఐకెఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు హన్నన్ మొల్ల మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల కారణంగా వ్యవసాయం సంక్షోభంలోపడి నలుగుతోందన్నారు. వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు అర్ధాకలితో ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందన్నారు. సమావేశంలో ఎఐకెఎస్ అఖిల భారత ఆర్థిక కార్యదర్శి కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షులు టి.సాగర్, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఐక్యంగా ఉద్యమించండి
- పంట నష్టాన్ని పరిశీలించిన ఎఐకెఎస్ బృందం

కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో నష్టపోయిన పత్తి మిరప పంటలను అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఆర్థిక కార్యదర్శి కృష్ణ ప్రసాద్, జాతీయ నాయకులు నితీష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ ఆదివారం పరిశీలించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటల ఖర్చులు బాగా పెరిగాయని, దిగుబడి తగ్గిందని, ధరలు గిట్టుబాటుగా లేకపోవడం వల్ల వ్యవసాయం చేయలేకపోతున్నా మని వాపోయారు. పత్తి పంటకు ఎకరాకు రూ.40,వేలు పెట్టుబడి పెడితే, రెండు క్వింటాళ్ల కన్నా దిగుబడి పెరగడం లేదన్నారు. క్వింటాకు కేవలం రూ.6వేలు మాత్రమే రావడంతో అప్పుల పాలవుతున్నామని తెలియజేశారు. మిరప ఎకరాకు రూ.70 వేల నుండి రూ.80 వేలు పెట్టుబడి పెడితే మూడుసార్లు కోతకు రావాల్సిన పంట కేవలం ఒకసారి మాత్రమే వచ్చి మిగిలింది ఎండిపోతోందన్నారు. రూ.లక్ష పెట్టుబడికి రూ.20 వేలు మాత్రమే వచ్చి రైతులు బతకలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత కిసాన్ సభ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం మాట్లాడుతూ రైతులుగా బాధపడుతూ పొలంలోనే కూర్చుంటే సమస్యలు పరిష్కారం కావని, రైతులంతా కలిసి సంఘంగా మారి, పోరాటం చేసే పద్ధతులను ఎంచుకొని న్యాయం జరిగే వరకూ పోరాడాలని, సంఘం ద్వారా మాత్రమే మన సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని, రైతు ఉద్యమం రైతులకు తోడుగా ఉంటుందని వారు తెలిపారు.



ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న అఖిల భారత ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా



కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో ఎండిపోయిన పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ఎఐకెఎస్ బృందం

తెలుగు గంగ 19వ ఉపకాల్వ చివరాయకట్టుకు

అందని సాగునీరు

- ఎగువ ప్రాంతంలో కాల్వకు అడ్డు గోడలు, గండ్లు, చెరువులకు మళ్లింపు
- పట్టించుకోని తెలుగు గంగ అధికారులు
- వందల ఎకరాల్లో ఎండుతున్న జొన్న పంట - ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - రుద్రవరం

తెలుగు గంగ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తెలుగు గంగ 19వ ఉపకాలవకు చివరి ఆయ కట్టుకు సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. దిక్కుతోచని రైతులు ఆందోళన చెందుతున్నారు. రుద్రవరం మండలం లోని తెలుగు గంగ ప్రధాన కాల్వ పరిధిలోని 19వ ఉపకాలవ కింద వందలాది ఎకరాల్లో రైతులు జొన్న పంటను సాగు చేశారు. దాదాపు 20 కిలోమీటర్ల పొడవున ఉన్న తెలుగు గంగ 19వ ఉపకాల్వ కింద అప్పనపల్లి, చిన్న కంబలూరు, బి.నాగిరెడ్డి పల్లె, చిలకలూరు, చందలూరు, మందలూరు గ్రామాలకు చెందిన రైతులు దాదాపు 2 వేల ఎకరాలకు పైగా జొన్న, పంటను సాగు చేశారు. తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా ఇప్పటికీ వారాబందీ పద్ధతితో 6 సార్లు తెలుగంగ అధికారులు సాగునీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేసిన ప్రతిసారీ ఎగువ ప్రాంతంలో ఉన్న రైతులు కాలువకు అడ్డుగోడలు, గండ్లు కొట్టి సాగు నీటిని తమ పంటలకు, నాయకులు చెరువుల్లో చేపల పెంపకం కోసం నీటిని మళ్ళించుకుంటున్నారు. దీంతో చివరి ఆయకట్టున ఉన్న పంట పొలాలకు సాగు నీరు అందడం లేదు. ఫలితంగా వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన జొన్న పంట వాడుముఖం పట్టి ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు గత 20 రోజుల క్రితం ఎగువన ఉన్న రైతులతో మాట్లాడి అరకొరగా కొన్ని మీటర్ల పొడవున సాగునీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఒక తడి జొన్న పంటకు సాగునీరు అందింది. ప్రస్తుతం గత నాలుగు రోజుల క్రితం సాగునీటిని తెలుగంగ అధికారులు వదిలారు. ఈ నీరు 19 ఉపకాల్వ ద్వారా కొన్ని కిలోమీటర్ల మేర మాత్రమే ప్రవహించి చివరి ఆయకట్టున ఉన్న రైతులకు చుక్క నీరు కూడా రాలేదు. దీంతో రైతులు సాగునీరు అందక సాగు చేసిన పంటలను ఎండుముఖ పడుతుండడంతో ఆందోళన చెందు తున్నారు. ఉన్నతాధికారులు, తెలుగంగ అధికారులు స్పందించి చివరి ఆయకట్టున ఉన్న 19 ఉపకాలవ రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకొని వాడిపోయిన పంటలకు ప్రాణం పోయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

సాగునీరు అందక వాడుముఖం పట్టిన జొన్న పంట



అధికారుల నిర్లక్ష్యం వలనే చివరాయకట్టుకు సాగునీరు అందడం లేదు



తెలుగు గంగ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే 19వ ఉపకాలవ కింద ఉన్న చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదు. కాలువలో వస్తున్న నీటిని కొందరు నాయకులు తమ చెరువుల్లో చేపల పెంపకం కోసం మళ్లించుకుంటున్నారు. వారిని వారించే ధైర్యం తెలుగు అధికారులకు లేక మిన్నకుండిపోతుండడంతో చివరి ఆయకట్టు రైతులకు ఒక చుక్క నీరు కూడా పారడం లేదు. అధికారులు కాలువలో పారుతున్న నీటిని సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటే చివరి ఆయకట్టుకు నీరు పారుతుంది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసాం. తీరా పంటలు పండే సమయంలో ఇలా నీటిని మళ్లించుకుంటుండడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. తెలుగుంగ ఉన్నతాధికారులు నీటిని ఎక్కడా మళ్లించకుండా చివరి ఆయకట్టు వరకు పారే విధంగా చర్యలు తీసుకోవాలి.

- రైతు, సూరిబాబు, చిలకలూరు గ్రామం.

ఒక్క తడి నీరు పారితే పంటలు పూర్తిగా పండుతాయి



తెలుగు గంగ 19 ఉపకాలవ ద్వారా చివరి ఆయకట్టు రైతులకు ఒక తడి నీరు పారితే జొన్న పంట పూర్తిగా పండుతుంది. ప్రస్తుతం జొన్న పంట సాగునీరు అందక వాడుబట్టి ఎండిపోయే పరిస్థితి నెలకొంది. తెలుగు గంగ అధికారులు ఎగువన ఉన్న రైతులతో మాట్లాడి నీరు పారే విధంగా చేయాలి.

- రైతు పార్థసారధి రెడ్డి, చిలకలూరు గ్రామం.

నిర్లక్ష్యం చేస్తే పతనమే..

- జిల్లా వ్యాప్తంగా భిక్షాటన, మిడుతూరులో పొర్లుదండాలతో నిరసన
- ఆరో రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె
- సంఘీభావం తెలుపుతూ పాల్గొన్న చిన్నారులు, తల్లులు
- తాళాలు పగలకొట్టడం కాదు.. సమస్యకు పరిష్కారం చూపండి : సిఐటియు

ప్రజాశక్తి - విలేకరులు

తమ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే పతనం తప్పదని అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లాలో అంగన్‌వాడీల సమ్మె ఆరో రోజు ఆదివారం కొనసాగింది. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో అంగన్‌వాడీలు భిక్షాటనలు చేపట్టి నిరసన తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాల ఎదుట చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులు బాలింతలు, గర్భిణులు, చిన్నారులు సంఘీభావం తెలియజేస్తూ పాల్గొన్నారు. నంద్యాలలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలుతో కలిసి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దగ్గర వేసిన టెంట్ నుండి టెక్కె సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం మానవహారం నిర్వహించారు. మిడుతూరు లోని చెన్నకేశవ స్వామి ఆలయంలో అంగన్‌వాడీలు పొర్లుదండాలు పెడుతూ తమ సమస్యలు పరిష్కరించేలా సిఎం మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. (వార్త 6 పేజీలో...)



నంద్యాల పట్టణంలో అంగన్వాడీల నిరసనకు మద్దతు తెలియజేస్తూ పాల్గొన్న గర్భిణీలు, బాలింతలు, పిల్లలు లబ్ధిదారులు



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

గ్రామాలను అభివృద్ధి చేయడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంఘపట్నం, రామాపురం గ్రామాల్లో రూ. 2.39 కోట్లతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ, సిసి రోడ్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నడూ కూడా ఇన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి జరగలేదన్నారు. జగనన్న ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలతో సచివాలయ భవనాలను నిర్మించి ప్రజలకు సంక్షేమ పథకాలు, కావలసిన పనులను అక్కడికక్కడే చేసుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాబోవు ఎన్నికల్లో బనగానపల్లె ఎమ్మెల్యేగా తనన్ను, సిఎంగా జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, తహశీల్దార్ ప్రసాద్ బాబు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా అంబటి రవికుమార్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని బత్తులూరు పాడు గ్రామానికి చెందిన అంబటి రవి కుమార్ రెడ్డిని వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఆదివారం అంబటి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కషి చేస్తానని పేర్కొన్నారు.



అంబటి రవికుమార్ రెడ్డి

టిడిపి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

- 380 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ

ప్రజాశక్తి - ఆత్మకూర్

టిడిపి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరెడ్డి సహకారంతో కర్నూల్ నగరంలోని శ్రీ మెడికల్, డెంటల్ స్పెషలిస్ట్ వైద్యులు సుద్దుల శ్రీనివాస్, సంతోషి లక్ష్మి పర్యవేక్షణలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా అధ్వర్యంలో పట్టణంలోని స్పోర్ట్స్ క్లబ్ ఆవరణంలో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిడిపి శ్రీశైలం నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంఛార్జి షాబుద్దీన్, సీనియర్ నాయకులు రేడియం నూర్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగుర్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపూర్ బాషా, నియోజకవర్గ ఎస్సి సెల్ కార్యదర్శి నాగరత్నంలు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. పుచ్చిపోయిన దంతాలకు, దంతాలపై గార, దవడ దంతాల సమస్యలు, రూట్ కెనాల్ సమస్యలకు వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఎటువంటి దంత సమస్యలు ఉన్నా కర్నూల్ శ్రీ మెడికల్, డెంటల్ స్పెషలిస్ట్ హాస్పిటల్‌ని సంప్రదించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరెడ్డి అందించిన సేవా భావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు కొనియాడారు. డాక్టర్ సంతోషి లక్ష్మి రోగుల్ని పరీక్షించిన తీరును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.



ఉచిత దంత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

ప్రజల్లో మార్పు మొదలైంది : కాంగ్రెస్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజల్లో మార్పు మొదలైందని, నంద్యాల పార్లమెంట్ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఆదివారం నంద్యాలలోని రాజీవ్ గాంధీ భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంటింటికి కాంగ్రెస్ అనే కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇందిరమ్మ రాజ్యమే రానుందని జోస్యం చెప్పారు. నిన్న కర్ణాటక, నేడు తెలంగాణ, రేపు ఆంధ్ర ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందనేదే తమ నినాదమన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమతో పాటు విభజన హామీల అమలు మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్ళనున్నామని తెలిపారు. పాత కాంగ్రెస్ నాయకులు తిరిగి రావాలని కోరారు. త్వరలో ఆళ్లగడ్డలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు, నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు యస్ఎండి ఫరూఖ్, జిల్లా ట్రెజరీ ప్రసాద్, రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటికి కాంగ్రెస్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డిసిసి అధ్యక్షులు జై.లక్ష్మీ నరసింహ యాదవ్, చింతల మోహన్ రావు, చింతలయ్య తదితరులు

ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్డు ఏర్పాటు

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

భక్తులు, ప్రజల సౌకర్యార్థం కోసం ప్రత్యేకంగా రైల్వే అధికారులతో మాట్లాడి రూ. 35 లక్షలతో మాలిక్ బాబా గుడి నుంచి పాతబుగ్గ శివాలయం వరకు సీసీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేసినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ఆదివారం డోన్ పట్టణంలోని మాలిక్ బాబా గుడి నుంచి పాతబుగ్గ శివాలయం వరకు వేసిన సిసి రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు సౌకర్యం ఉండేదని, కానీ ప్రస్తుతం రైల్వే వాళ్ల పనులు చేయడం వల్ల రోడ్డు అంతా పాడైపోయిందని తెలిపారు. ప్రజలు ఆ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే వేసినట్లు తెలిపారు. సీసీ రోడ్డును ఏర్పాటు చేయించినందుకు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్‌లు కోట్రికె.హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ కటికె వేణు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, మున్సిపల్ డిఈ రసూల్, ఏఈ సురేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా వేసిన సిసి రోడ్డును పరిశీలిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్



ఎస్పీకి అవార్డును అందజేస్తున్న డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి

ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డికి ప్రతిష్టాత్మక అవార్డు


ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతిష్టాత్మక డిజిపి డిస్క్ కమెండేషన్ అవార్డుకు నంద్యాల జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, దిశ, శాంతిభద్రతల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరచిన ఐపిఎస్ అధికారులకు కమెండేషన్ అవార్డు ఇవ్వడం ఆనవాయితీ. అందులో భాగంగా మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి అవార్డును అందుకున్నారు.

సిఎం సహాయక నిధి కింద రూ. 5.46 కోట్ల లబ్ది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలో 20 విడతల్లో 902 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 45 లక్షల 75 వేల 500 రూపాయల లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో 20వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 19 మంది లబ్ధిదారులకు మంజూరయిన 20 లక్షల 76 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సదుపాయం పొందడానికి సిఎం జగన్మోహన్ రెడ్డి 25 లక్షల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలో మూడు వేల జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. టిడిపి పాలనలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయాలను సజీవంగా ఉంచాలనే లక్ష్యంతోనే ఆరోగ్యశ్రీ పథకానికి పెద్ద పీట వేశారని తెలిపారు.



సిఎం సహాయక నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


అత్తార్ జాహిద్ హుస్సేన్‌ని అభినందిస్తున్న నాయకులు

అత్తార్ జాహిద్ హుస్సేన్‌కు ముస్లిం మైనార్టీ నాయకుల అభినందనలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణానికి చెందిన అత్తార్ జాహిద్ హుస్సేన్‌ను వైసిపి ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంతో ముస్లిం మైనార్టీ నాయకులు, వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఆదివారం అత్తార్ జాహిద్ హుస్సేన్‌కు ముస్లిం మైనార్టీ నాయకులు, వైసిపి నాయకులు కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఆసిఫ్ ,కరిముల్లా, మౌలాలి, ఖాజా మొహిద్దిన్, షాషావలి, ముక్తియార్, కరీం, మహమ్మద్, సలీం, సోయాబ్, జైన్, ఆస్రప్, వెంకటేశ్వర్లుతో పాటు ముస్లిం మైనార్టీ నాయకులు వైసీపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లకి చెందిన రాజశేఖర్ రెడ్డి బైక్‌పై వెళ్తుండగా కొలిమిగుండ్ల- కలవటాల మధ్యలో అదుపుతప్పి కింద పడడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. గాయపడిన అతన్ని వెంటనే తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోనిబస్టాండ్ సమీపంలో చర్చి ఆవరణంలో యేసే నా రక్షకుడు మినిస్ట్రీస్ పాస్టర్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ నాయకులు ఎద్దుల జోసెఫ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర రెడ్డి హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు అడుగు జాడల్లో నడవడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాస్టర్లకు గౌరవ వేతనం అందించి అన్ని విధాలా ఆదుకుంటున్నారన్నారు. అనంతరం పాస్టర్ జోసెఫ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ కోసం స్థలాన్ని ఎమ్మెల్యేను అడిగామని, ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి స్థలం కొనుగోలుకు నిధుల కోసం చొరవ చూపారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవులకు రావలసిన హక్కుల కోసం తాము పోరాటం చేస్తామన్నారు. అనంతరం క్రిస్మస్ పాటలతో దైవ సేవకుల సందేశాలతో సెమీ క్రిస్మస్ వెడుకలు ఘనంగా నిర్వహించారు.



జోసఫ్‌ను సన్మానిస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి

జాతీయస్థాయి బాలోత్సవ్ విజేతలకు సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

గుంటూరు నగరం నంబూరులో నిర్వహించిన వివిఐటి బాలోత్సవ్-2023 కాంపిటీషన్‌లో శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నేషనల్ లెవెల్‌లో ఏకంగా 41 బహుమతులు సాధించిన సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో అభినందన సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, డాక్టర్ జి.రవికృష్ణ, డైరెక్టర్ మౌలాలి రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో 60 విభాగాలలో 605 పాఠశాలల నుండి 16 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. రాయలసీమలో అత్యధిక బహుమతులు సాధించిన ఒకే ఒక్క పాఠశాల శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని తెలిపారు. వివిఐటి బాలోత్సవ్ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ఎపి తెలుగు భాషా సంఘం అధ్యక్షులు విజయ్ బాబును ప్రశంసించారు. డాక్టర్ జి.రామకృష్ణా రెడ్డి, డాక్టర్ జి.రవికృష్ణ మాట్లాడుతూ గురురాజా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ఆసక్తిగల అంశాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తూ ప్రతిభా పాటవాలను మెరుగు పరుస్తున్నారని ఈ ఫలితాలే పాఠశాల అభ్యున్నతికి నిదర్శనమన్నారు. జాతీయ స్థాయిలో ఏకంగా 41 బహుమతులను సాధించడం నంద్యాల పట్టణానికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అతిథులు విద్యార్థులకు మెమోమంటో, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రవేశించిన ప్రతి విభాగంలో అత్యధిక బహుమతులు సాధించినట్లుగా డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. విద్యార్థుల విజయాలకు కృషి చేసిన ఉపాధ్యాయ బందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు మనోహర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.


విజేతలను అభినందిస్తున్న ముఖ్య అతిథులు

చెంచులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు పట్టణంలో జగనన్న చెంచు కాలనీ వద్ద గుడిసెలు వేసుకున్న జీవిస్తున్న చెంచులకు రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్డీవో దాసు టార్పాలిన్ పట్టాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ చెంచులకు మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, ఇళ్ల నిర్మాణం కల్పిస్తామని అన్నారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని చెప్పారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు దస్తగిరి పర్ల మాట్లాడుతూ 51 మంది చెంచులకు టార్పాలిన్లు పంపిణీ చేసి, భోజన వసతి కల్పించినట్లు చెప్పారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజలకు మెడికల్ క్యాంపులు , రక్తదాన శిబిరాలు, దుప్పట్లు, చీరల పంపిణీ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ ప్రసాద్, లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ ఇమ్మానియేల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మునిరుద్దీన్, నాగశేషులు, చాంద్ బాషా, తిరుపాలు, శాలుబాషా, విఆర్వోలు చక్రపాణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చెంచులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్న ఆర్‌డిఒ దాసు, రెడ్ క్రాస్ సభ్యులు

టిడిపితోనే భద్రత, భవిష్యత్తు : అన్సర్ బాషా

ప్రజాశక్తి - చాగలమర్రి

తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు భద్రత, భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష అన్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక 227వ బూతులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గారెంటీ కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మాటలు తప్ప పనులు ఏవీ కాలేదన్నారు. పనికిరాని కార్పొరేషన్ల ఏర్పాటు వల్ల ఒరిగింది ఏమీ లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపికి మద్దతు పలికి భూమా అఖిలప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ముల్లా గఫార్, టిడిపి నాయకులు ఆకుల ఇర్షాద్, నాగూర్ భాష, గంగుల భాస్కర్, రఫీ, దేవి తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను అందజేస్తున్న ఎంఎస్ అన్సర్ బాష

నేటి నుండి జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

- జయప్రదం చేయండి : ఎఇ నాగరాజు

ప్రజాశక్తి-డోన్

నేటి నుండి 24వ తేదీ వరకు నిర్వహించే జాతీయ వినియోగదారుల వారోత్సవాలను జయప్రదం చేయాలని డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వినియోగదారుల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యాపారస్తులు బిల్లులు ఇవ్వకపోతే నేరుగా జాయింట్ కలెక్టర్‌కి లేదా వినియోగదారుల సంఘానికి ఫిర్యాదు చేయాలని కోరారు. అన్యాయానికి గురయిన వినియోగదారులు కన్స్యూమర్ కోర్టును సంప్రదిస్తే వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. బాధితులు న్యాయవాదులతో సంబంధం లేకుండా కన్స్యూమర్ కోర్టును ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని చెప్పారు. వినియోగదారుల రక్షణ, ఈ కామర్స్ డిజిటల్ వర్తకంపై విద్యార్థులను జాగృతి చేస్తూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తామని తెలిపారు. వినియోగదారులకు హక్కులు, పరిరక్షణ, ఈ కామర్స్ డిజిటల్ వర్తకంపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు వస్తువును కొనుగోలు చేసినప్పుడు కచ్చితంగా బిల్లులను తీసుకోవాలని, అప్పుడే నష్టపోయినప్పుడు పరిహారం పొందడానికి వీలుగా ఉంటుందన్నారు. 18 సంవత్సరాలలోపు బాలబాలికలు 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు స్కూల్ ఐడెంటి కార్డు ఆధార్ కార్డుతో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 22వ తేదీ వ్యాసరచన పోటీలు, 23వ తేదీ వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 8520852058కు సంప్రదించాలని కోరారు.


వినియోగదారుల రక్షణ సంఘం డోన్ తాలూకా అధ్యక్షులు ఏఈ నాగరాజు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

పొదుపు సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మండల మహిళా సమాఖ్య ఎపిఎం ఆధ్వర్యంలో పాణ్యంలోని భారతి, విజయభారతి గ్రామ సంఘాలకు సంబంధించిన ఆఫీసు భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘం భవన నిర్మాణంలో తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. భవన నిర్మాణం విషయంలో ఇంకా ఏమైనా సహాయం కావాలంటే ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ హుస్సేన్ బీ, ఎపిఎం, సర్పంచి, జెడ్పిటిసి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం మద్దూరు గ్రామానికి చెందిన గూడ రాణి (20) శనివారం పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో గూడారాణి అమ్మమ్మ జ్ఞానమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.అశోక్ ఆదివారం తెలిపారు.


అదృశ్యమైన యువతి

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో ఐకాన్ ఐవిఎఫ్ సంతాన సాఫల్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమయింది. అవొపా సహకారంతో ఐకాన్ ఐవిఎఫ్ సంతాన సాఫల్య కేంద్రం ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్లో ఉన్న ఐకాన్ ఐవిఎఫ్ సంతాన సాఫల్య కేంద్రంలో డాక్టర్ డి.రజనీ దేవి, డాక్టర్ కాత్యాల పర్యవేక్షణలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. సంతానలేమి, గర్భిణీ, స్త్రీ సంబంధిత సమస్యలకు వైద్యులు వైద్య సేవలు నిర్వహించారు. కార్యక్రమంలో అవొపా నాయకులు, ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది

ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలంలో ఈవిఎంలపై ఓటర్లకు బిఎల్‌ఓలు ఆదివారం అవగాహన కల్పించారు. 99, 100, 101, 102 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగించిన విధానాన్ని ఓటర్లకు బిఎల్‌ఓలు చూపించారు. కార్యక్రమంలో బిఎల్‌ఓలు నాగన్న, గణేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న బిఎల్‌ఓలు

నిరుద్యోగ యువతకు

జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయి

- డిఎస్‌పి శ్రీనివాస రావు

ప్రజాశక్తి - ఆత్మకూర్

పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు జనరల్ స్టడీస్ జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని స్నేహ స్టడీ సర్కిల్‌లో ఎస్‌జిటి వెంకటేశ్వర్లు తయారు చేసిన డిఎస్‌సి గ్రూప్ పరీక్షల పుస్తకాన్ని డిఎస్‌పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసరావు ఆత్మకూరు పట్టణంతో పాటు గ్రామాల్లోని నిరుద్యోగ యువత ఎస్‌జిటి వెంకటేశ్వర్లు తయారు చేసిన డిఎస్‌సి గ్రూప్ పరీక్ష పుస్తకాన్ని చదివి, ఉద్యోగాలను సాధించాలని తెలిపారు. మారుమూల ప్రాంతమైన ఆత్మకూరు పట్టణంలో ఇలాంటి పుస్తకాలను తయారు చేసి నిరుద్యోగులకు అందించడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత ఇలాంటి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని, పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. స్నేహ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి.ఆశ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఆత్మకూరు పట్టణంలో తమ స్నేహ స్టడీ సర్కిల్‌లో అనేకమంది యువత శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. వెంకటేశ్వర్లు తయారు చేసిన డీఎస్సీ గ్రూప్ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్‌ను నిరుద్యోగులకు అందించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకునేందుకు అవకాశం లేని పేద నిరుద్యోగ యువతకు అందుబాటులోనే ఉండే విధంగా స్నేహ స్టడీ సర్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై కృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది అడిగె శ్రీధర్, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి శ్రీనివాస్ రావు, స్నేహ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆశ తదితరులు


మెమొంటోను అందజేస్తున్న డైరెక్టర్ ఆశ తదితరులు

సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ టీమ్ కోచ్‌గా సయ్యద్

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ పిఇటిగా పని చేస్తున్న సయ్యద్ సౌత్ జోన్ బ్యాడ్మింటన్ టీం కోచ్‌గా నియమితులయ్యారు. అసోసియేషన్ ఇండియన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వారు నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ పోటీలకు రాయలసీమ విశ్వవిద్యాలయానికి చెందిన బ్యాడ్మింటన్ టీంకి సయ్యద్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఆదివారం శిక్షణ ముగించుకొని చిత్తూరు జిల్లా వేలూరులోని వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ నెల 19వ తేదీ నుండి 24 వరకు జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు కోచ్‌గా వ్యవహరించనున్నారు.



నిర్లక్ష్యం చేస్తే పతనమే..

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల కలెక్టరేట్ : అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పతనం తప్పదని సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజు ఆదివారం కొనసాగింది. ఈ నిరసన కార్యక్రమంలో లబ్ధిదారులు, చిన్నారులు పాల్గొని అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఏసురత్నం, ఏ.నాగరాజు, ఎపి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యం.నిర్మల, ప్రాజెక్ట్ కార్యదర్శి సునీతలు మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, బాలవెంకట్, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరసన దీక్ష కొనసాగింది. ఈ దీక్షకు చిన్నారుల తల్లులు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. అనంతరం స్థానిక అడ్డవాగు వద్ద సిఐటియు నాయకురాలు పద్మావతి, నాగమణి, సంజమ్మ, వై.పద్మావతి వసంత, ఎఐటియుసి నాయకురాలు చంద్రకళ, వహీదా, ఇందుమతిల ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు బిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. **మిడుతూరు :** స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో అంగన్‌వాడీలు పొర్లుదండాలు పెడుతూ తమ సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి.లక్ష్మి కుమారి, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి పక్కిరి సాహెబ్, జిల్లా నాయకులు టి ఓబులేష్, సిఐటియు జిల్లా నాయకురాలు జి.నాగమణి మాట్లాడారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో అంగన్వాడి సెంటర్ల తాళాలు పగులగొట్టిన వారిపై కేసు నమోదు చేయాలని ఏఎస్ఐ సుబ్బయ్యకి ఫిర్యాదు చేశారు. అంగన్వాడి వర్కర్స్ మారెమ్మ, రమాదేవి, గౌతమి, సైదాబీ, బిస్మిల్లా, సంతోషిని, జయమ్మ పాల్గొన్నారు. **పగిడ్యాల :** అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన మండల స్థాయి అధికారులపై అంగన్వాడీ కార్యకర్తలు నారాయణమ్మ, స్వర్ణలత ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అధికారులపై చర్య తీసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాలకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని కోటవీధి ఎల్లమ్మ గుడి దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రాలను వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణలు సందర్శించారు. అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించకుండా నియంతత్వంతో సెంటర్ల తాళాలు, తలుపులు ధ్వంసం చేయడం విచారకరమన్నారు. రైతు సంఘం నాయకులు బెస్తరాజు, అంగన్వాడీ నాయకులు మదార్ బి, లక్ష్మీదేవి, రుక్మిణమ్మ, హుస్సేన్ బి, నౌసాబేగం, హరిత పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** అంగన్వాడీల సమ్మెకు చిన్నారులు, తల్లులు సంఘీభావం తెలుపుతూ పాల్గొన్నారు. అంగన్వాడి యూనియన్ నాయకులు ఆనందమ్మ, శ్యామల, వసంత, వ్యకాసం నాయకులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు కేంద్రాల లబ్ధిదారుల చిన్నారుల తల్లులు, గర్భవతులు మద్దతు తెలియజేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, కవిత, వాణి, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, వెంకటలక్ష్మి, లక్ష్మి, ప్రియాంక, ప్రమీల, రవణమ్మ, అరుణ, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, నాయకులు మాబాషా, గణపతి, సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు. **రుద్రవరం :** సిఐటియు, ఏఐటియుసి ధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు మనోజ, తిరుపాలమ్మ, బిబి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **వెలుగోడు :** తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు వెలుగోడులోని అన్ని అంగన్వాడీల సెంటర్ల నుండి పిల్లలు, తల్లులు మద్దతు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వి.నాగమోహన్, అంగన్వాడీ నాయకురాళ్లు భాగ్య లక్ష్మి, అనిత, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దావీదు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి మండల నాయకులు పద్మావతి, శ్రీదేవి, ప్రభావతి, భాగ్యలక్ష్మి, త్రివేణి, మహాలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కడమల కాల్వలో అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు యత్నం

- అడ్డుకున్న సిఐటియు, అంగన్వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని కడమల కాలువ గ్రామంలో ఆదివారం వీఆర్వో, ఈఓఆర్డి పోలీసుల సహాయంతో అంగన్వాడీ కేంద్రాల తలుపులను తెరిచేందుకు యత్నించారు. సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు సెంటర్ తాళాలను తీయడాన్ని అడ్డుకున్నారు. కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరికి చేసేదిలేక అధికారులు వెనుదిరిగారు. మండలంలోని అన్ని కేంద్రాలను తెరవనివ్వబోమని, సమ్మెను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.


అధికారులు అడ్డుకుంటున్న అంగన్వాడీలు, సిఐటియు నాయకులు


నందికొట్కూరు : స్థానికులతో మాట్లాడుతున్న నాయకులు


ఆత్మకూరు : సంఘీభావం తెలుపుతున్న చిన్నారులు, తల్లులు


చాగలమర్రిలో సంఘీభావం తెలుపుతున్న చిన్నారులు, తల్లులు


మిడుతూరు : పొర్లు దండాలు పెడుతున్న అంగన్‌వాడీలు


పగిడ్యాల : పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు


బండి ఆత్మకూరు : సంఘీభావం తెలుపుతున్న చిన్నారులు, తల్లులు



రుద్రవరం : నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు